


మన దునియా
Our News Our World
RNI Number
TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న
మన దునియా
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది.
రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



సంపుటి: 04 సంచిక: 38 బుధవారం అక్టోబర్ 14, 2026 వెల: రూ.4.00


# పాపం పుణ్యం చెప్పుకోవడానికి మిగిలింది

- కల్తీ లేని వస్తువు వెతికినా దొరకని పరిస్థితి వచ్చేసింది
- కల్తీ లేకుండా బతకడమే కష్టమయ్యే కాలం దాపురించింద
- కల్తీ నూనెతో ప్రజలు భయాందోళన గురవుతున్నారు
- తనిఖీలు కరువు ఫుడ్ ఇన్స్పెక్టర్ ఎక్కడ?
- ఫుడ్ ఇన్స్పెక్టర్ పై పలు ఆరోపణలు మౌనం ఎందుకు?



**నిజామాబాద్ జిల్లా**

**మన దునియా ప్రతినిధి**

..కల్తీ..ఈ మాట వింటేనే ప్రజల గుండె గుబెల్ మంటోంది. అయినా ప్రజలు చేయగలిగిందేమీ లేక, కల్తీలను కూడా లెక్క చేయకుండా సర్దుకుపోతున్నారు. తానే నీటి నుంచి, తినే తిండి దాకా అన్నీ కల్తీ అని తెలిసినా చేసేదేమీ లేక, కల్తీ అనే పదమే లేకుండా నాలుగు వేళ్లు నోట్లోకి వెళ్లడం లేదంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వాలకు పట్టింపు లేదు. చట్టానికి తీరిక లేదు. పట్టుకునేందుకు వ్యవస్థలకు సమయం లేదు. దాంతో సామాన్యుడు కల్తీల మీద పోరాటం చేసే శక్తిలేక, ఉరుకుల పరుగుల జీవితంలో తనను తాను నిందించుకుంటూ బతుకులీడుస్తున్నాడు. కారణం తన అశక్తత. తన అసమర్థత. తన శక్తి హీనత. బతుకు పోరాటంలోనే అలసిపోతున్న సగటు వ్యక్తి వ్యవస్థల మీద పోరాటం చేసేందుకు జంకుతున్నాడు. ఒకప్పుడు తప్పును తప్పని నిలదీసేందుకు వెనుకాడేవారు కాదు. కాని ఇప్పుడు తప్పును తప్పని చెప్పడానికి వెనుకాడుతున్నాడు. ఒక రకంగా చెప్పాలంటే భయపడుతున్నాడు. మనకెందుకు లే అని పారిపోతున్నాడు. అలా జీవితంలో సర్ధుకుపోవడం మేలనుకుంటున్నాడు. పిరికితనం అలవాటు చేసుకుంటున్నాడు.


మిగతా 2 లో






# రైతన్నకు గడ్డు కాలం..!


2లో


- వానాకాలం పంటలపై ప్రకృతి పంజా
- రాష్ట్రవ్యాప్తంగా రూ.20 వేల కోట్ల పంట నష్టం?
- సాగు విస్తీర్ణం 25--30 శాతం తగ్గిందన్న అంచనాలు
- వర్షాభావం.. తెగుళ్లు.. వాతావరణ మార్పులతో అన్నదాతకు కష్టాలు

# తెలంగాణకు ఎల్‌నినో ముప్పు?

- 50 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం!
- రానున్న నెలల్లో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం
- తాగునీటి కొరతతో పాటు వ్యవసాయంపై తీవ్ర ప్రభావం
- జలాశయాల్లో సగటు నిల్వలతో పోలిస్తే సగమే నీరు
- ముందస్తు కార్యాచరణకు అధికారులకు ప్రభుత్వ ఆదేశాలు




**హైదరాబాద్, అక్టోబర్ 13 మన దునియా ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రంలో రానున్న నెలల్లో ఎల్‌నినో ప్రభావం, వర్షపాత పరిస్థితులపై ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో నీటి వనరుల నిర్వహణపై ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్రంలో రానున్న పది నెలలపాటు, ఆ తర్వాత కూడా తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించినట్లు సమాచారం.


మిగతా 2 లో

# రైతన్నకు గడ్డు కాలం..!

మొదటిపేజీ తరువాయి

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 13**

రాష్ట్రంలో అన్నదాతకు వానాకాలం సీజన్ కష్టాలను మిగిల్చిందా? పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులకు ప్రకృతి వైపరీత్యాలు తీవ్ర నష్టాన్ని కలిగించాయా? వర్షాభావ పరిస్థితులు, తెగుళ్ల దాడి, వాతావరణ మార్పులు వ్యవసాయ రంగాన్ని దెబ్బతీశాయా? అనే ప్రశ్నలు రైతాంగాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ వానాకాలం సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టం భారీగా నమోదైనట్లు ప్రచారం జరుగుతుండగా, నష్టంపై సమగ్ర అంచనా, అధికారిక గణాంకాలపై స్పష్టత రావాల్సి ఉంది.

### రూ.20 వేల కోట్ల నష్టం.. రైతుకు కోలుకోలేని దెబ్బ!

వానాకాలం పంటల నష్టం రూ.20 వేల కోట్ల వరకు ఉంటుందని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అంచనా వేసినట్లు సమాచారం. ఈ అంచనా నిజమైతే వ్యవసాయ రంగంపై దాని ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చుల కోసం అప్పులు చేసి సాగు చేసిన రైతులకు పంట నష్టం మరిన్ని ఆర్థిక ఇబ్బందులను తెచ్చిపెట్టే ప్రమాదం ఉంది. అయితే ఈ అంచనాకు సంబంధించిన అధికారిక నివేదిక, లెక్కింపు వివరాలు ధృవీకరించాల్సి ఉంది.

### సాగు విస్తీర్ణం తగ్గుదల..ఎందుకీ పరిస్థితి?

గతంతో పోలిస్తే ఈసారి సాగు విస్తీర్ణం 25 నుంచి 30 శాతం వరకు తగ్గినట్లు పేర్కొంటున్నారు. వర్షాల అనిశ్చితి, సాగు ఖర్చుల పెరుగుదల, పంటలపై తెగుళ్ల ప్రభావం వంటి అంశాలు రైతుల నిర్ణయాలను ప్రభావితం చేసి ఉండవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే సాగు విస్తీర్ణం తగ్గుదలపై అధికారిక గణాంకాలతో స్పష్టత రావాల్సి ఉంది.

### వర్షాభావం.. తెగుళ్ల దాడి!

వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, సరైన సమయంలో వర్షాలు కురవకపోవడం, కొన్ని ప్రాంతాల్లో తెగుళ్ల ఉధృతి పంటల దిగుబడిపై ప్రభావం చూపే అవకాశం ఉంది. పంట చేతికొచ్చే సమయంలో నష్టం వాటిల్లితే రైతుల ఆదాయంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇప్పటికే సాగు కోసం పెట్టిన పెట్టుబడులను తిరిగి పొందలేకపోతే అప్పుల భారం పెరిగే ఆందోళన నెలకొంటుంది.

### రైతులను ఆదుకునేదెవరు?

పంట నష్టంపై ప్రభుత్వం సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితులను గుర్తించాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. నష్టపోయిన రైతులకు అర్హత మేరకు పరిహారం అందించాలని, పంటల బీమా, రుణాలు, తదుపరి సాగుకు అవసరమైన సహాయంపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాయి.

### అన్నదాతకు భరోసా కల్పించాలి!

వ్యవసాయమే ఆధారంగా జీవించే రైతు కుటుంబాలు పంట నష్టంతో ఆర్థికంగా కుంగిపోకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. పంట నష్టం అంచనాలను అధికారికంగా వెల్లడించడం, బాధిత రైతులను గుర్తించడం, సహాయ చర్యలను వేగవంతం చేయడం కీలకం. అన్నదాతకు భరోసా కల్పించే చర్యలు తీసుకుంటేనే వ్యవసాయ రంగంపై పెరుగుతున్న ఆందోళనలకు కొంత ఉపశమనం లభిస్తుంది.

మొదటిపేజీ తరువాయి

# పాపం...పుణ్యం చెప్పుకోవడానికి మిగిలింది



తనను తాను మోసం చేసుకుంటున్నాడు. ఇది సమాజంలో ఏ ఒక్కరి పరిస్థితి కాదు. సామాన్య ప్రజల నుంచి మొదలు ప్రభుత్వాలలో కీలకభూమిక పోషిస్తున్న పాలకులు కూడా పట్టించుకోవడం మానేశారు. అందుకు కారణాలు కూడా వున్నాయి. రాజకీయ పార్టీలకు ఫండ్స్ కావాలి. పాలకులకు ఆస్థులు కావాలి. అంటే వ్యాపారులను వసూలు చేసుకోవాలి. అంటే వ్యాపారులు వారి కనుసన్నల్లో వుండాలి. ఇంతకు మించి పెద్దగా ఆలోచించడానికి ఏమీ లేదు. అయినా ఆ పాలకులే కల్తీని సేవిస్తున్నారు. భుజిస్తున్నారు. పేరు పెద్ద ఊరు దిబ్బ అన్నట్లు మనం ఉదయం లేచిన నుంచి పడుకునే వరకు ప్రతిదీ కల్తీనే వాడుతున్నాం. ఉదయం లేచిన వెంటనే తాగే నీళ్లు కల్తీ. కాని వాటిని కొనుగోలు చేసి మరీ తాగుతున్నాం. మన తాగే కాఫీ కల్తీ. టీ కల్తీ. ఆఖరుకు పాలు కల్తీ. పాల విషయానికి వస్తే ఎలా తయారు చేస్తున్నారో కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నారు. కాని పాలకులు ఏం చేయలేకపోతున్నాడు. వాళ్లు కూడా అవే పాలను తాగకుండా వుండలేకపోతున్నారు. పాకెట్ పాలకు అలవాటు పడ్డాము. అవి ఎలా వస్తున్నాయో చూస్తూనే వున్నాం. ఒక వేళ స్వచ్ఛమైన పాలను కనీసం పల్లెల్లోనైనా దొరుకుతున్నాయా? అదీ లేదుదెల రక్తాన్ని పాలగా మార్చేలా వాటిని ఇంజక్షన్లు చేస్తున్నారు. లీటరు పాలిచ్చే గేదే నుంచి రెండు లీటర్లు పిండేస్తున్నారు. గేదెలను హింసిస్తున్నారు. అలాంటి పాలను తాగడం వల్ల మన శరీరాలలో అనేక మార్పులు వస్తున్నాయి. రోగాలు దరి చేరుతున్నాయి. గేదెలకు ఇచ్చే ఇంజక్షన్ల మూలంగా మన శరీరంలో హార్మోన్లు సమతుల్యత దెబ్బతింటోంది. ఆడపిల్ల జీవితాలను చిదిమేస్తుంది. గతంలో ఒక వయసు వస్తే తప్ప ఆడపిల్లలో మార్పులు వచ్చేవి కాదు. కాని ఇలాంటి కల్తీ వస్తువుల వాడకం మూలంగా వారిలో హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటోంది. ఇక మనం వంటింట్లో వాడే మంచినూనె గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రస్తుతం రిఫైండ్ ఆయిల్ అని నిత్యం వాడుతున్న మంచినూనే ఎలా తయారు చేస్తున్నారో అందరికీ తెలుసు. రిఫైండ్ ఆయిల్ అనేది కొన్ని వేల కోట్ల రూపాయల వ్యాపారంగా మారిపోయింది. అనేక కంపనీలు ఉద్భవించాయి. ప్రభుత్వాలు ఆ కంపనీలకు ప్రోత్సహిస్తున్నాయి. వాటి స్థాపనకు అన్ని రకాలుగా సహకరిస్తున్నాయి. అసలు రిఫైండ్ ఆయిల్ తయారీ విధానం ఎలా వుంటుందనేది మీడియా కూడా కళ్లకు కట్టినట్లు చూపిస్తూనే వుంటుంది. కాని చేసేదేమీ లేదు. గత రెండు దశాబ్ధాల క్రితం వరకు కనీసం పల్లెల్లో పొద్దు తిరుగుడు పువ్వు పంట కనిపించేది. కాని గత పదేళ్లుగా ముఖ్యంగా మన తెలంగాణలో పొద్దు తిరుగుడు సాగు అన్నది కంటికి కనిపించడం లేదు. దేశ వ్యాప్తంగా కూడా దాని సాగు కనుమరుగైంది. దేశంలో విస్తారంగా పొద్దు తిరుగుడు పువ్వు పండిన సమయంలో ఎక్కడా సన్‌ఫ్లవర్ ఆయిల్ నూనే కనిపించేది కాదు. కనీసం ప్రభుత్వం రేషన్ షాపుల్లో కూడా విక్రయించేవారు కాదు. దేశంలో రేషన్ షాపుల్లో పామోలిన్ నూనెను సరఫరాచేసేవారు. కాని ఎక్కడా సన్‌ఫ్లవర్ సరఫరాచేసేవారు కాదు. ప్రభుత్వ వసతీ గృహాలలో కూడా గత ఇరవై ఏళ్ల క్రితం వరకు పామోలిన్ నూనెను సరఫరా చేసేవారు. సన్‌ఫ్లవర్‌కు తావులేదు. చోటు లేదు. ఇప్పుడు మన దేశంలోనే ఎక్కడా దాని సాగు లేదు. కాని సన్‌ఫ్లవర్ నూనె మాత్రమే మార్కెట్‌ను ముంచెత్తుతోంది. మరి ఎక్కడినుంచి వస్తోందన్న దానిపై సమాధానం చెప్పేవారు లేరు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పొద్దుతిరుగుడు గింజలతో, క్రూడ్ ఆయిల్ మిక్స్ చేసి, కొన్ని వందల సెంటీగ్రేడ్‌లో వేడిచేసి, రకరకాల కెమికల్స్ కలిపి సన్‌ఫ్లవర్ ఆయిల్ తయారు చేస్తున్నారు. దాని వల్ల ప్రజల ఆరోగ్యాలకు పెద్దఎత్తున ప్రమాదం ఎదురౌతుందని తెలిసినా పాలకులకు పట్టిలేదు. కారణం మన దేశ జనాభాకు అవసరమైన పంటలు లేవు. దిగుబడి అవకాశంలేదు. మార్కెట్‌లో పొద్దు తిరుగుడు గింజలు కిలో కనీసం రూ.400లకు పైగా రేట్ వుంది. ఒక కిలో నూనెరావాలంటే కనీసం మూడు కిలోలు అవసరం. ఒక కిలో సన్‌ఫ్లవర్ ఆయిల్ నాచురల్ నూనె కావాలంటే సమారు.1200 రూపాయలు చెల్లించాల్సిందే. కాని రిఫైండ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ మల్టీ నేషనల్ కంపనీలు అందమైన ప్యాకింగ్‌లలో, ప్లాస్టిక్ టిన్‌లలో లీటర్‌ను రూ.120కి విక్రయిస్తున్నారు. ఇదెలా సాధ్యం అని ఎవరూ అడగరు. పూర్తిగా నాణ్యమైన సన్‌ఫ్లవర్ నూనె కొనుక్కొలేము. మన జీవితాలకు, వచ్చే జీతాలకు అన్నీ నాణ్యమైన వస్తువులుకొనుగోలు చేయలేం. అందుకు మనం సర్ధుకుపోతున్నాం. మల్టీ నేషనల్ కంపనీలు తయారు చేసి ఇచ్చే నాసిరకం మంచినూనెను చౌకగా కొనుక్కుంటున్నాం. అదేదో సినిమాలో కోడిని వేలాడదీసుకొని చికెన్ తింటున్నట్లు భ్రమపడుతూ భోజనం చేసినట్లు, రిఫైండ్ ఆయిల్ చాల మంచిందని వాడుకుంటున్నాం. ఆకలి తీర్చుకుంటున్నాం. తర్వాత వచ్చే ఆపద సంగతి తర్వాత చూసుకుందామని వాయిదా వేసుకంటున్నాం. ఆరోగ్యాలు పాడైపోతున్నాయని లబోదిబో మంటున్నాం. ఓ ముప్పై ఏళ్లక్రితం గుండె జబ్బులు అంటే ఎవరికీ తెలియవు. బిపిలు షుగర్ వ్యాధులు వున్నట్లుకూడ చెప్పుకున్న సందర్భాలు లేవు. కాని ఇప్పుడు వయసుతో సంబంధం లేదు. చిన్న వయసుల్లోనే షుగర్లు వస్తున్నాయి. బిపిలు పెరిగిపోతున్నాయి. అందుకు కారణం మనం వాడుతున్న కల్తీ ఆహార వస్తువులు. ఉత్తరాధిన కొండ కోనల్లో జీవనం సాగించే ప్రజల్లో థైరాయిడ్‌సమస్యలుంటాయి. వారి కోసం తయారుచేసిన ఐయోడైజ్డ్ ఉప్పు ఇప్పుడు దేశమంతా అమ్ముతున్నారు. మైదాన ప్రాంతాలలో థైరాయిడ్ జబ్బులకు కారణమౌతున్నారు. అయినా మనం ఫ్లూర్ ఫ్లో ఉప్పు కావాలని కొంటున్నాం. సముద్రం నుంచి నేరుగా వచ్చే ఉప్పులో వుండే ఖనిజాలతో కూడిన ఉప్పును దూరం చేసుకున్నాం. మార్కెట్‌లో కనీసం అలాంటి ఉప్పు విక్రయాలు కూడా ఎప్పుడో ఆగిపోయాయి. జనాలు కొనడం మానేశారు. వ్యాపారులు అమ్మడం మానేశారు. ఒకప్పుడు అల్లం వెల్లుల్లి మన సంప్రదాయం ప్రకారం వాడకపోయేవారు. ఎప్పుడో పైత్యం చేస్తే అల్లం వాడేవారు. కాని వెల్లుల్లిని తక్కువగా వాడుతుండేవారు. కాని ఇప్పుడు అల్లం వెల్లుల్లి లేకుండా వంటలు చేయడంలేదు. దాంతో ఈ వ్యాపారం కూడా పెద్దపెద్ద కంపనీలకు కాసుల వర్షం కురిపిస్తోంది. అయితే ఇక్కడ పాడైపోయిన అల్లాన్ని, వెల్లుల్లిలను పేస్టులు చేసి, అందులో ఆసిడ్ లాంటి భయంకరమైన కెమికల్స్ కలిపి నిలువ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. ఇక మన సంప్రదాయ తినుంబండారాలు, నేతిమిఠాయిలు అంటే అందరికీ ఎంతో ఇష్టం. ఇటీవల ఎమరాల్డ్ అనే ఓ స్వీట్ తయారీ దారులు పైకి మాత్రం పూర్తి ఆర్గానిక్ అని ప్రచారం చేసుకుంటూ ప్రజలను మోసం చేయడం చూశాం. అంటే ప్రజల బలహీనతలను కూడా పెద్దఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు. స్వచ్ఛమైన నెయ్యితో తయారు చేసిన మిఠాయిలు అంటూ, కల్తీ మిఠాయిలు అంటగడుతున్నారు. జనాలను నిండా ముంచుతున్నారు. అసలు ఏం తినాలన్నా భయపడే పరిస్థితులు సృష్టించిన కల్తీగాళ్లే, ఇవి తింటే తప్ప గతి లేదన్న రోజులు తీసుకొస్తున్నారు. కల్తీ తయారీ ఆపాల్సిన సమయంలో, మన శరీరాలను కల్తీలకు అలవాటు చేస్తున్నారు. మనం చేయగలిగిందేమీ లేదు. వాడకుండా వుండకుండా వుండలేము. కాలంతోపాటు మనం మౌనంగానే కల్తీలను తింటూ కాలం వెల్లవెచ్చడం తప్ప చేసేదేమీ లేదు.! అయ్యో..అనుకోవడం తప్ప ఆగేది లేదు!

మొదటిపేజీ తరువాయి

# తెలంగాణకు ఎల్‌నినో ముప్పు?

అయితే ఈ స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతాయనే విషయాన్ని అధికారిక వాతావరణ శాఖ అంచనాలతో నిర్ధారించాల్సి ఉంది. ఎల్‌నినో ప్రభావం వర్షపాతం, ఉష్ణోగ్రతలపై చూపే ప్రభావం పరిస్థితులను బట్టి మారుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో నీటి లభ్యత, జలాశయాల నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, వ్యవసాయ ఆధారిత ప్రాంతాల్లో నీటి కొరత తలెత్తకుండా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు వెలువడుతున్నాయి.

రాష్ట్రంలో భూగర్భ జలమట్టాలు వేగంగా పడిపోతున్నాయన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో రోజుకు దాదాపు మూడు అడుగుల మేర నీటిమట్టాలు తగ్గుతున్నాయని పేర్కొంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే బోరుబావులపై ఆధారపడే రైతులు, గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. తాగునీటి అవసరాల కోసం బోరుబావులపై ఆధారపడే గ్రామాల్లో నీటి లభ్యత తగ్గితే ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. మరోవైపు రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలు సాధారణ స్థాయితో పోలిస్తే సుమారు 50 శాతమే ఉన్నట్లు సమాచారం. వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోతే తాగునీటి అవసరాలు తీర్చడం, సాగునీరు అందించడం మరింత కష్టతరమయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలను అంచనా వేసి, అవసరాలకు అనుగుణంగా వినియోగ ప్రణాళిక రూపొందించాలని సంబంధిత శాఖలు చర్యలు చేపట్టాల్సి ఉంది.వ్యవసాయ రంగంపై కరువు ప్రభావం తీవ్రంగా పడే ప్రమాదం ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించినట్లు సమాచారం. సాగునీటి లభ్యత తగ్గితే పంటల సాగు విస్తీర్ణం, దిగుబడులు, రైతుల ఆదాయంపై ప్రభావం పడవచ్చు. ముఖ్యంగా వర్షాధార పంటలు సాగు చేసే రైతులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక, విత్తనాల వినియోగం, సాగు సమయాలపై జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా అధిక నీరు అవసరమయ్యే పంటలను సాగు చేస్తే ఆర్థిక నష్టాలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. అందువల్ల వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పంటల ప్రణాళిక, నీటి పొదుపు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. నీటిని సమర్థంగా వినియోగించే పద్ధతులు, బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి విధానాలను ప్రోత్సహించడం ద్వారా అందుబాటులో ఉన్న నీటితో సాగును కొనసాగించేందుకు అవకాశం ఉంటుంది. కరువు పరిస్థితులు ఏర్పడితే రైతులకు అవసరమైన సహాయ చర్యలపై కూడా ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాల్సి ఉంటుంది. తాగునీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడకుండా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులకు సూచించినట్లు సమాచారం. ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేయాల్సి ఉంది. నీటి వృథాను అరికట్టడం, సరఫరా పైపుల్లో లీకేజీలను సరిచేయడం, శుద్ధి చేసిన మురుగునీటిని తాగునీటికి అవసరం లేని పనులకు వినియోగించడం వంటి చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు భావిస్తున్నారు. ఉద్యానవనాలు, మొక్కల పెంపకం, ఇతర అనుకూల అవసరాలకు శుద్ధి చేసిన నీటిని ఉపయోగిస్తే తాగునీటి వనరులపై ఒత్తిడి తగ్గుతుంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ తాగునీటి సమస్యలు ఎదురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన సరఫరా ఏర్పాట్లు చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడం, అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించడం వంటి చర్యలకు సంబంధించి శాఖల మధ్య సమన్వయం అవసరం. నీటి కొరత తీవ్రతరం కాకముందే కార్యాచరణ చేపట్టడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు తగ్గించవచ్చు.ఎల్‌నినో ప్రభావంపై వస్తున్న అంచనాల నేపథ్యంలో రాష్ట్రంలో నీటి వనరుల సంరక్షణ, వ్యవసాయ ప్రణాళిక, తాగునీటి సరఫరాపై సమగ్ర కార్యాచరణ అవసరమవుతోంది. అయితే ఎల్‌నినో ఏర్పడిందనే కారణంతోనే తెలంగాణలో తప్పనిసరిగా తీవ్ర కరువు ఏర్పడుతుందని లేదా 50 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని నిర్ధారించలేం. వాస్తవ పరిస్థితులు వర్షపాతం, వాతావరణ మార్పులు, జలాశయాల నిల్వలు, భూగర్భ జలాల లభ్యతపై ఆధారపడి ఉంటాయి. అందువల్ల భారత వాతావరణ శాఖ అంచనాలను అనుసరిస్తూ, నీటి నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షించడం కీలకం. ప్రజలు కూడా తాగునీటిని పొదుపుగా వినియోగించడం, నీటి వృథాను అరికట్టడం, వర్షపు నీటిని ఒడిసిపట్టే ఏర్పాట్లు చేసుకోవడం వంటి చర్యలు చేపట్టాలి. ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలతో సిద్ధమై, వ్యవసాయం, తాగునీరు, పశువుల అవసరాలకు ప్రాధాన్యం ఇస్తే ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుంది. రానున్న కాలంలో వాతావరణ పరిస్థితులు, నీటి నిల్వలపై అధికారిక అంచనాలు ఈ విషయంలో మరింత స్పష్టతనివ్వనున్నాయి.

# ప్రజాస్వామ్య పరిరక్షణపై కాంగ్రెస్ నేతల చర్చ

- జైరాం రమేశ్‌తో భేటీ అయిన మంత్రి వివేక్ వెంకటస్వామి
- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ హాజరు
- ఎన్నికల్లో పారదర్శకతపై అభిప్రాయాల మార్పిడి
- ప్రతి ఓటరుకు స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు కల్పించాలన్న నేతలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 13 మన దునియా ప్రతినిధి:**

ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, రాజ్యాంగ హక్కుల సంరక్షణ వంటి అంశాలపై కాంగ్రెస్ నాయకుల మధ్య చర్చ జరిగింది. తెలంగాణ మంత్రి వివేక్ వెంకటస్వామి న్యూఢిల్లీలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరాం రమేశ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పాల్గొన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం నిలబెట్టడం, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం కల్పించడం వంటి అంశాలపై నాయకులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయానికి అత్యంత ప్రాధాన్యం ఉంటుందని, ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా కొనసాగడం అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఎన్నికల నిర్వహణలో పారదర్శకత ఉండటం ప్రజాస్వామ్యానికి కీలకమని మంత్రి వివేక్ వెంకటస్వామి అభిప్రాయపడ్డారు. ఓటర్ల హక్కులను పరిరక్షించడంతో పాటు, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా తన ఓటు హక్కును వినియోగించుకునే పరిస్థితులు ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు సంబంధించిన విధానాలు, నిబంధనలు స్పష్టంగా ఉండటం, వాటి అమలులో జవాబుదారీతనం పాటించడం ముఖ్యమని నాయకులు చర్చించినట్లు మంత్రి వెల్లడించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎన్నికల నిర్వహణలో నమ్మకాన్ని పెంచే చర్యలు అవసరమని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడటం, ప్రజాస్వామ్య సంస్థల స్వతంత్రతను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయమే ప్రజాస్వామ్యానికి పునాది అని, ఆ అభిప్రాయం ఎన్నికల ద్వారా స్వేచ్ఛగా వ్యక్తమయ్యేలా చూడాలని అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు తలెత్తకుండా సంబంధిత వ్యవస్థలు పారదర్శకంగా పనిచేయడం అవసరమని చర్చించారు. ఓటర్ల హక్కులకు సంబంధించిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, రాజ్యాంగ విలువలపై అవగాహన పెంపొందించడం వంటి అంశాలపైనా దృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు. ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజలకు విశ్వాసం ఉండటం దేశ రాజకీయ వ్యవస్థ స్థిరత్వానికి ముఖ్యమని పేర్కొన్నారు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
బుధవారం
అక్టోబర్ 14, 2026

# ఏటీఎం దోపిడీ ఎఫెక్ట్?..

## నలుగురు హోంగార్డులు సస్పెన్షన్?..

## ఏఎస్సై, కానిస్టేబుల్?కు ఛార్జ్?మెమో..!

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా**

**మన దునియా ప్రతినిధి:**

గాంధారి మండల కేంద్రంలోని ఎస్?బీఐ ఏటీఎంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన చోరీ ఘటన జిల్లా పోలీసు శాఖను కుదిపేసింది. ఈ ఘటనలో పలువురిని ఎస్పీ సస్పెండ్? చేసినట్లు సమాచారం.గాంధారి మండల కేంద్రంలోని ఎస్?బీఐ ఏటీఎంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన చోరీ ఘటన జిల్లా పోలీసు శాఖను కుదిపేసింది. ఈ కేసులో విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న కారణంతో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సంబంధిత సిబ్బందిపై చర్యలకు ఆదేశించారు.

**ఎటిఎం నలుగురు హోంగార్డులు..**

**ఏఎస్సై, కానిస్టేబుల్?**

ఈ ఘటనకు బాధ్యులుగా చేస్తూ.. ఏకంగా నలుగురు హోంగార్డులను సస్పెండ్ చేయడంతో పాటు, సదాశివనగర్ పోలీస్ స్టేషన్?కు చెందిన ఏఎస్సై, ఏఆర్పీసీలకు ఛార్జిమెమోలు జారీ చేసినట్లు తెలుస్తోంది. కాగా.. ఈ కేసులో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఏటీఎం చోరీకి పాల్పడిన దొంగలు ఎక్కడి నుంచి వచ్చారు.. చోరీ తర్వాత ఎక్కడికి వెళ్లారనే దానిపై ప్రత్యేక బృందాలు విచారణ జరుపుతున్నాయి. కమర్షియల్ ఏరియాగా పేరున్న గాంధారి మండల కేంద్రంలోని ఎస్?బీఐ ఏటీఎంలో భారీగా చోరీ జరగడం కలకలం రేపింది. ప్రతిరోజూ కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగే గాంధారి లాంటి కమర్షియల్ ప్రాంతంలో ఏకంగా రూ. 25 లక్షల వరకు చోరీ జరిగినట్లు భావిస్తుండడంతో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వీలైనంత త్వరగా నిందితులను పట్టుకోవాలని పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది.

**ఏటీఎం సీసీ పుటేజీల ఆధారంగా..**

ఇప్పటికే సీసీ కెమెరాల ఆధారంగా ప్రాథమికంగా ఒక నిర్ధారణకు వచ్చిన పోలీసులు ఆ దిశగా విచారణను ముమ్మరం చేసినట్లు సమాచారం. జిల్లాలో ఇంత పెద్ద మొత్తంలో ఏటీఎం చోరీ జరగడం ఇదే మొదటిసారి కావడంతో ఈ ఘటన పోలీసు శాఖకు తీరని మచ్చగా మిగిలింది. దాని ఫలితంగానే విధుల్లో నిర్లక్ష్యం వహించారన్న కారణంతో పోలీసు సిబ్బందిపై జిల్లా ఎస్పీ కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు



తెలుస్తోంది. రాత్రి పూట పెట్రోలింగ్ చేస్తూ ఆపరేషన్ కవచ్ విధుల్లో ఉండి కూడా ముగ్గురు దొంగలు స్కార్పియో వాహనంలో పోలీసుల కళ్లుగప్పి నిమిషాల వ్యవధిలో భారీ చోరీకి పాల్పడడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల నైట్ పెట్రోలింగ్ సరిగా జరగడం లేదని, ఫలితంగా చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయన్న ఆరోపణలకు ఈ ఘటన నిదర్శనంగా నిలుస్తోంది.

**ఏటీఎం అంతర్ రాష్ట్ర దొంగల పనేనా..?**

అయితే ఏటీఎం చోరీకి పాల్పడిన దుండగులు అంతర్రాష్ట్ర దొంగలుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ముఖానికి మాస్కులు మాత్రమే ధరించే దొంగలు ఈసారి పంథా మార్చి మహిళలు వేసుకునే నైటీలతో చోరీకి పాల్పడటం కలకలం రేపింది. అలాగే పోలీసులకు ఆధారాలు దొరక్కుండా ఉండేందుకు ఏటీఎం మిషన్?పై స్ప్రే కొట్టి గ్యాస్ కట్టర్ ద్వారా ఏటీఎంను కొల్లగొట్టడం అంతర్ రాష్ట్ర ముఠా పనిగానే పోలీసులు భావిస్తున్నారు.

# ఎండిన పంటలను పరిశీలించిన బీజేపీ ఇంచార్జ్ యెండల

**నిజామాబాద్ జిల్లా మన దునియా:**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం కోనాపూర్ హన్మజిపేట్ కాలునాయక్ తండాలో ఎండిపోయిన వరి పంటలను బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ యెండల లక్ష్మీనారాయణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారుగా 200 ఎకరాల్లో వరి పంట ఎండిపోవడంతో రైతులు తీరా ఇబ్బందుల్లో ఉన్నారని ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి బాన్సువాడ రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ గారు బిజెపి నాయకులు పైడిమల్ లక్ష్మీనారాయణ నాగరాజ్ సాయిబాబా శివకుమార్ లక్ష్మణ్ దత్తు సంజీవులు సందీప్ సురేష్ రాథోడ్ మోహన్ తదితరులు ఉన్నారు.



# మెట్‌పల్లి ఆర్టీసీ డిపో సిబ్బందికి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం

- జగిత్యాల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి

**మన దునియా,మెట్‌పల్లి:అక్టోబర్ 13**

విపత్తుల ముప్పు తగ్గింపు అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ, జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మెట్‌పల్లి ఆర్టీసీ బస్ డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు మరియు ఇతర సిబ్బందికి సీపీఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సీపీఆర్ చేయడం నేర్చుకోవాలని, అత్యవసర వైద్య పరిస్థితుల్లో ముఖ్యంగా గుండె ఆగిపోయినప్పుడు సకాలంలో సీపీఆర్ చేయడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. వైద్య సహాయం అందేలోపు సీపీఆర్ చేయడం బాధితుల ప్రాణాలను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సీపీఆర్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ, జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో వివిధ పాఠశాలలు, కళాశాలల్లో కూడా సీపీఆర్ అవగాహన శిబిరాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడే నైపుణ్యాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కోశాధికారి పూదరి నరేందర్ గౌడ్, మేనేజింగ్ కమిటీ సభ్యులు కందుకూరి కృష్ణారెడ్డి, చిట్ల రాజ మనోహర్ రెడ్డి, మచ్చ నారాయణ, తుమ్మనపల్లి సత్యనారాయణ, చిత్తారి మధుకర్, సిరిపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ హరి కార్యక్రమంలో పాల్గొన్నారు.




# అక్టోబర్ 15 నుంచి ఏపీ, తెలంగాణలో భారీ వర్షాలు!

**మన దునియా,ఏపీ,తెలంగాణ:అక్టోబర్ 13**

రెండు తెలుగు రాష్ట్రాల్లోకి ఇప్పటికే ఈశాన్య నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తున్నాయి. దీంతో రానున్న రోజుల్లో ఏపీ, తెలంగాణ వాతావరణంలో కీలక మార్పులు జరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారుల తెలిపారు. దీంతో రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలిపారు. ఇప్పటికే ఓ పక్క ఎల్ నినో వల్ల నీటి సమస్యతో రైతులందరూ ఆందోళన చెందుతున్నారు. దీంతో ఈ వార్త రైతులకు కాస్త ఉపశమనం కలిగించనున్నట్టేంది. ఇక వివరాల్లోకి వెలితే..




**ఆంధ్రప్రదేశ్‌లో..**

అయితే బంగాళాఖాతంలో ఈశాన్య రుతుపవనాలకు సంబంధించిన 'ఈస్టర్లీ వేవ్' అనగా వాతావకణంలో మార్పులను సూచించేది. దీంతో రానున్న రెండు రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో పోడి వాతావరణం ఎర్పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో ఈ నెల అక్టోబర్ 15 నుండి వాతావరణంలో మార్పులు మొదలయి కోస్తాంధ్ర తీర ప్రాంతాల్లో వర్షాల కొద్ద కొద్దిగా పెరగనున్నట్టు నిపుణుల తెలిపారు. ఇలా మొదలై క్రమంగా అక్టోబర్ 15 నుండి 27 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని సముద్రతీర ప్రాంతాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, తిరుపతోపాటు దక్షిణ కోస్తా జిల్లాల్లో అక్టోబర్ 15 నుండి 27 మధ్య మోస్తరు నుండి ఉరుములు మెరుపులతో కూడిన అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారుల తెలిపారు.

**తెలంగాణలో భారీ వర్షాలు..**

రానున్న రోజుల్లో తెలంగాణలో అక్టోబర్ 17 లేదా 18 నుండి వర్షాలు ప్రారంభం కానునట్టు సమాచారం. ఎపీలో మొదలైన వాతావరణ మార్పులు రాను కాను బంగాళకాతంలో భారీ అల్పపీడనం ఎర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో దక్షిణ, తూర్పు తెలంగాణ జిల్లాలైన నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు, రంగారెడ్డి, వికారాబాద్, సిద్దిపేట్, మెదక్, ప్రాతాల్లో తేలిక పాటి వర్షాలు పడనున్నట్టు అధికారులు తెలిపారు. దీంతో హైదరాబాద్‌లో కూడా భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారు తెలిపారు.

**నవంబర్ నెలలోను వర్షాలు పడే చాన్స్..**

అయితే అక్టోబర్ 28 తరువాత కూడా ఈ వర్షాలే కురిసే అవకాశం ఉందని నైరుతి రుతుపవనాల కలయికతో రాను రాను నవంబర్ మొదటి వారంలో బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనంతో పాటు వాయుగుండాలు ఎర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. దీంతో ఇది తీవ్ర తుఫాన్ గా ఏర్పడి నవంబర్ నెలలోను కోస్తాంధ్ర ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారుల తెలిపారు.

# కొలిక్కిరాని కూటమి చర్చలు

**మన దునియా,అమరావతి:అక్టోబర్ 13**

నగరపాలక సంస్థల మేయర్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఛైర్మన్ పోస్టుల్లో ఏ పార్టీ ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలన్న విషయంలో కూటమి పార్టీల చర్చలు కొలిక్కి రాలేదు. ఆ పోస్టులకు రిజర్వేషన్లు ఖరారైనందున.. అక్కడ ఏ పార్టీకి బలమైన అభ్యర్థులున్నారన్న దాన్నిబట్టి తదుపరి చర్చలు కొనసాగించాలని నిర్ణయించినట్టు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య సీట్ల పంపకాలపై ఇంకా స్పష్టత రాలేదు. నిన్న సాయంత్రం చంద్రబాబు, మనోహర్, మాధవ్ దాదాపు రెండు గంటలకు పైగా చర్చలు జరిపారు. ముఖ్యంగా పలు మేయర్, ఛైర్మన్ సీట్ల విషయంలో పవన్ కల్యాణ్ పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. తన ప్రతిపాదనలను మనోహర్ ద్వారా టీడీపీకి పంపగా, సాధ్యాసాధ్యాలపై సీఎం చంద్రబాబు, పల్లా శ్రీనివాస్ పరిశీలిస్తున్నట్లు సమాచారం.



# దసరా నుండి జిల్లాలో పత్తి కొనుగోలు ప్రారంభించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ లక్ష్మీ కిరణ్ అధికారులను ఆదేశించారు

**మన దునియా,సిద్దిపేట:అక్టోబర్ 13**

మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 9 వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో 23 సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని అన్నారు. పత్తి కొనుగోలు చేసేందుకు అన్ని కొనుగోలు కేంద్రాలలో తూకం యంత్రాలు, తేమ శాతం కలిసి యంత్రాలు సిద్ధం చేయాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి దుర్గం ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా తూనికలు మరియు కొలతల అధికారి శివరంజని, సిసిఐ అధికారులు, పత్తి మిల్లర్లు, మార్కెటింగ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
బుధవారం
అక్టోబర్ 14, 2026

# హుజూర్‌నగర్‌లో ఆక్రమణదారులపై పోలీసుల కొరడా!

**రోడ్లు, ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే ఇక చర్యలు తప్పవు.. చలానాలు, కేసులు నమోదు**

**సీఐ చరమంద రాజు ఆదేశాలతో రంగంలోకి ఎస్ఐలు చలికంటి నరేష్, హనుమా నాయక్**

**మన దునియా,హుజూర్‌నగర్,అక్టోబర్ 13**

హుజూర్‌నగర్ పట్టణంలో రహదారులు, ఫుట్‌పాత్‌ల ఆక్రమణలపై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలనే లక్ష్యంతో ఆక్రమణలపై కఠిన చర్యలు చేపడుతున్నారు. సీఐ చరమంద రాజు ఆదేశాల మేరకు ఎస్ఐలు చలికంటి నరేష్, హనుమా నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు చర్యలను ముమ్మరం చేశారు.

**రహదారుల ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి**

పట్టణంలోని రహదారులపై తోపుడు బండ్లు ఏర్పాటు చేయడం, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడం, దుకాణాల ఎదుట బోర్డులు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం వంటి చర్యలపై పోలీసులు దృష్టి సారించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చలానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేస్తున్నారు.

**వృద్ధుడి మృతి ఘటనతో అప్రమత్తం**

ఈరోజు హుజూర్‌నగర్ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందిన ఘటన నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. రహదారులపై ఆక్రమణల కారణంగా పాదచారులు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేందుకు చర్యలు చేపడుతున్నారు. పట్టణంలో రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టి పెడుతున్నారు.




**నిబంధనలు పాటించాల్సిందే!**

రహదారులు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగిస్తే ఉపేక్షించేది లేదని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. వ్యాపారులు నిబంధనలు పాటించాలని, ప్రజలు నడిచేందుకు కేటాయించిన ఫుట్‌పాత్‌లను ఆక్రమించవద్దని సూచిస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

**ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు**

హుజూర్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించి, పాదచారులు, వాహనదారులకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించడమే లక్ష్యంగా పోలీసు శాఖ చర్యలు కొనసాగిస్తోంది. ఆక్రమణల నియంత్రణకు వ్యాపారులు సహకరించాలని పోలీసులు కోరుతున్నారు.

# ఏపీ-తమిళనాడు ముఖ్యమంత్రులు చంద్రబాబు-విజయ్ భేటీ

**గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై చర్చ**

**చెన్నై తాగునీటి అవసరాలు తీర్చాలని కోరిన తమిళనాడు సీఎం**

**మన దునియా,అమరావతి, అక్టోబర్ 13**

విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనేందుకు విజయవాడ వచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి సి జోసెఫ్ విజయ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. మంగళవారం క్యాంప్ ఆఫీసుకు వచ్చిన సీఎం విజయ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు ముఖ్యమంత్రులు పలు అంశాలపై అధికారులతో కలిసి చర్చించారు. ప్రధానంగా గోదావరి-కావేరి నదుల అనుసంధానం ఆవశ్యకతను సీఎం చంద్రబాబు సమావేశంలో వివరించారు. నదుల అనుసంధానం కరువుకు శాశ్వత పరిష్కారంగా అభివర్ణించారు. మరోవైపు తెలుగు గంగ ద్వారా చెన్నైకు మరింతగా తాగునీరు విడుదల చేయాలని సీఎం విజయ్ కోరారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో కృష్ణా జలాలు తగ్గడం, తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొన్నప్పటికీ చెన్నయ్ దాహార్తి తీర్చే విషయంలో ఏపీ ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే 4.08 టీఎంసీల నీటిని చెన్నై నగరానికి విడుదల చేసినట్టు సీఎం చంద్రబాబు చెప్పారు. నీటి లభ్యత, అవసరాలకు అనుగుణంగా మరికొంత నీటిని విడుదల చేయడంపైనా ఆలోచన చేస్తామని చెప్పారు.




# గర్భంలో శిశువు మృతి ఘటనపై స్పందన

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**



వైద్యురాలు, సిబ్బంది నిర్లక్ష్యం లేదు... సిబ్బందికి సమాచారం ఇవ్వకుండానే ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లిన గర్భిణీ... అమావాస్య తర్వాత డెలివరీ కోసం వస్తానని గర్భిణీ తెలిపింది... బాన్సువాడ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ వెల్లడి...కామారెడ్డి జిల్లా బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీకి సంబంధించిన ఘటనపై ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ స్పందించారు. వైద్యురాలు, ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా శిశువు మృతి చెందలేదని ఆయన వెల్లడించారు. గర్భిణీ ఆసుపత్రి సిబ్బందికి సమాచారం ఇవ్వకుండానే ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లినట్లు తెలిపారు. అమావాస్య తర్వాత డెలివరీ కోసం వస్తానని ఆమె చెప్పినట్లు సూపరింటెండెంట్ పేర్కొన్నారు. ఈ ఘటనపై బాధితుల ఆరోపణలు, ఆసుపత్రి సూపరింటెండెంట్ వివరణ నేపథ్యంలో వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది. ఘటనకు సంబంధించి వైద్య రికార్డులు, చికిత్స వివరాలు పరిశీలించి సమగ్ర విచారణ జరిపితేనే శిశువు మృతికి దారితీసిన కారణాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఓటు నమోదుకు మరో అవకాశం సీఈవో సుదర్శన్ రెడ్డి కీలక ప్రకటన

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 13**

తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా సవరణ కోసం ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా అర్హత సాధించిన వారు, ముసాయిదా జాబితాలో పేర్లు లేని వారి కోసం ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేస్తున్నట్లుగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈనెల 15, 16 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ల నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లుగా పేర్కొన్నారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లు ఈ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకుని ఫారమ్-6 దరఖాస్తును సమర్పించి తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సీఈవో సూచించారు.అదేవిధంగా, ప్రస్తుతం విడుదల చేసిన డ్రాఫ్ట్ జాబితాలో ఎవరి పేరు కనిపించకపోయినా, జాబితాలో పేరు లేనివారు వెంటనే ఫారమ్-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ స్పెషల్ క్యాంప్‌ల ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారందరి పేర్లను వచ్చే నవంబర్ 9న విడుదల చేయబోయే తుది ఓటర్ల జాబితాలో చేర్చనున్నట్లుగా సీఈవో సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. ఈ సదావకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# టాస్క్‌ఫోర్స్ చాకచక్యంగా దాడి, అక్రమంగా తరలిస్తున్న పశువుల అడ్డగింత, 11 ఆవులు,రెండు వాహనాలు స్వాధీనం

**మన దునియా,మంథని,లక్కేపల్లి:అక్టోబర్ 13**

ములుగు జిల్లా నుంచి కరీంనగర్ పట్టణానికి అక్రమంగా పశువులను తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం మంథని మండలం లక్కేపల్లి గ్రామం వద్ద వాహనాల తనిఖీలు చేపట్టింది.ఈ సందర్భంగా పశువులను అక్రమంగా తరలిస్తున్న రెండు వాహనాలను పోలీసులు పట్టుకున్నారు. వాహనాల్లో తరలిస్తున్న 11 ఆవులను,అలాగే ఒక మహీంద్రా క్యాంపర్,ఒక అశోక్ లేలాండ్ బడా దోస్త్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న ఆస్తుల వివరాలు: - 11 ఆవులు- మహీంద్రా క్యాంపర్ --ూ 05 ఖూ 8482- అశోక్ లేలాండ్ బడా దోస్త్ -- ూ 30 ు 5371నిందితుల వివరాలు:1. ఇస్లావత్ సోమన్న, తండ్రి: హుస్సేన్, వయస్సు:45 సంవత్సరాలు, మల్లంపల్లి గ్రామం, ములుగు జిల్లా.2. ఎం.డి. తుఫాన్,తండ్రి: బుడెన్‌సాబ్, వయస్సు:37 సంవత్సరాలు, మల్లంపల్లి గ్రామం, ములుగు జిల్లా.స్వాధీనం చేసుకున్న పశువులు, వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మంథని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓకు అప్పగించారు. అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



# అన్ని ఆస్పత్రుల్లో ట్రీట్మెంట్ ధరలను ఇక పై డిస్ ప్లే చేయాలి: కేంద్రం

**మన దునియా,న్యూఢిల్లీ:అక్టోబర్ 13**

అన్ని ఆస్పత్రుల్లో అందించే చికిత్సల ధరలను ప్రదర్శించేలా ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సూచించింది. ఈ మేరకు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు లేఖలు రాసింది. ప్రతి చికిత్సకు సంబంధించిన రేట్లను ఇంగ్లిష్ తో పాటు స్థానిక భాషలోనూ ప్రదర్శించాలని పేర్కొంది. ఈ నిబంధన అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని స్పష్టం చేసింది. ఆస్పత్రి బిల్లుల విషయంలో తలెత్తే వివాదాలు, ఫిర్యాదులను తగ్గించడమే ఈ నిర్ణయం ఉద్దేశమని కేంద్రం తెలిపింది.



# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత: జీఎం ఎన్. రాధాకృష్ణ

**మన దునియా, అక్టోబర్ 13,మంచిర్యాల జిల్లా**

ఘనంగా ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమం -6(స్పెషల్ కాంపెయిన్ -6) ?స్వయంగా చీపురు పట్టి, చెత్తను తొలగించి ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచిన జీఎం కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాలు సింగరేణి యాజమాన్య సూచనల మేరకు సింగరేణి సంస్థ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమం-6 లో భాగంగా మందమర్రి ఏరియాలోని కేకే-2 బంగ్లా ప్రాంగణంలో శ్రమదానం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం) ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు, కేకె-2 బంగ్లాస్ ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలు, ముండ్ల పొదలను తొలగించడంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు, కాగితాలు, ఎండిన ఆకులు ఇతర చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. జీఎం స్వయంగా చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేస్తూ ఉద్యోగులకు, అధికారులకు స్ఫూర్తిగా నిలిచారు.?ఈ సందర్భంగా ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ ?పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత. భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మనమందరం కృషి చేయాలి. రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ వెరిఫికేషన్ వీలైనంతగా తగ్గించడం, వ్యర్థాలను సక్రమంగా పారవేయడం ఎలక్ట్రానిక్ వ్యర్థాల )ను శాస్త్రీయ పద్ధతిలో తొలగించడం చాలా అవసరం.?అలాగే మందమర్రి ఏరియాలోని అన్ని గనులు (మైన్స్), డిపార్ట్‌మెంట్లు, కార్యాలయాలు, నివాస ప్రాంతాల్లో ఈ ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 31 నాటికి మందమర్రి ఏరియాలోని అన్ని ప్రాంతాలను పర్యావరణ హితంగా తీర్చిదిద్దాలని, పాత రికార్డుల తొలగింపు, స్క్రాప్ పారవేత పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ (ఈ అండ్ ఎం) బాలాజీ భగవతి జ, డి జి ఎం (ఐ ఈ డి) కిరణ్ కుమార్, ఏ ఎస్ ఓ, మురళి, ఎన్విరాన్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి, ఫారెస్ట్ అధికారి నవీన్, డీజీఎం (సివిల్) మదీనా భాష, పర్చేస్ అధికారి బాబు, ఐ టీ డీవై మేనేజర్ రవి, సీనియర్ పిఓ సురేందర్ మందమర్రి ఏరియా వివిధ విభాగాల అధికారులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






# కిడ్నీ స్టోన్ సమస్యతో ఆస్పత్రికి.. బ్రెయిన్ డెడ్ స్థితికి చేరిందంటూ సమాచారం!

హైదరాబాద్ మెడికవర్ ఆస్పత్రిలో చికిత్సపై కుటుంబ సభ్యుల ఆందోళన

ఎల్ఎల్‌బీలో గోల్డ్ మెడల్ సాధించిన యువ న్యాయవాది ఐశ్వర్య

రెండు నెలల క్రితమే వివాహం.. ఇంతలోనే విషాదకర పరిణామం!





**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 13**

కిడ్నీలో రాళ్ల సమస్యతో చికిత్స కోసం ఆస్పత్రిలో చేరిన 28 ఏళ్ల యువ న్యాయవాది ఐశ్వర్య ఆరోగ్య పరిస్థితి విషమించిందన్న సమాచారం కలకలం రేపుతోంది. హైదరాబాద్‌లోని మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితిపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

**చికిత్స కోసం వెళ్తే.. పరిస్థితి విషమం!**

ఈ నెల 6న కిడ్నీ స్టోన్ సమస్యతో ఐశ్వర్య మెడికవర్ ఆస్పత్రిలో చేరినట్లు సమాచారం. వారం రోజుల పాటు చికిత్స అందించిన అనంతరం ఆమె మెదడు పనితీరు తీవ్రంగా దెబ్బతిన్నట్లు, 80 శాతం బ్రెయిన్ డెడ్ అయిందని వైద్యులు తెలిపినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో అసలు ఏం జరిగిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ప్రతిభావంతురాలైన యువ న్యాయవాది**

ఐశ్వర్య ఎల్ఎల్‌బీలో గోల్డ్ మెడల్ సాధించిన ప్రతిభావంతురాలు. జీవితంలో ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాల్సిన ఆమెకు ఇలాంటి పరిస్థితి ఎదురవడం కుటుంబ సభ్యులను కలచివేస్తోంది. రెండు నెలల క్రితమే వివాహం జరిగిన నేపథ్యంలో ఈ పరిణామం మరింత విషాదాన్ని నింపింది.

**చికిత్సలో ఏం జరిగింది?**

కిడ్నీ స్టోన్ సమస్యతో ఆస్పత్రిలో చేరిన యువతి ఆరోగ్య పరిస్థితి ఇంత తీవ్రంగా మారడానికి కారణాలేమిటి? చికిత్స సమయంలో ఏవైనా అనూహ్య సమస్యలు తలెత్తాయా? ఆమె ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులకు వైద్యులు పూర్తి వివరాలు వెల్లడించారా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**విచారణ జరిపి నిజాలు వెల్లడించాలి!**

ఈ ఘటనపై వైద్యాధికారులు స్పందించి, చికిత్సకు సంబంధించిన వివరాలను పరిశీలించాలని బాధితురాలి కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఘటనకు గల అసలు కారణాలను వెలికితీసి, బాధ్యులెవరైనా ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# పాత కక్షలతో కర్రల దాడి.. పాల వ్యాపారి హత్య

## లుంగీ కట్టుకొని తిరిగినందుకు... కొట్టి చంపారు

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 13 పెద్దపల్లి జిల్లా మన దునియా ప్రతినిధి:**

బర్లకు పాలు పిండే సమయంలో ఇతరత్రా పనులు చేస్తున్నప్పుడు లుంగీ కట్టుకొని తప్పుడు సంకేతాలు ఇస్తున్నాడని కోపంతో పాత కక్షల నేపథ్యంలో ఓ వ్యక్తిపై కర్రలతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందిన ఘటన ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో గత 30 సంవత్సరాలుగా పాల వ్యాపారం చేస్తూ జీవిస్తున్న బి వెంకటేశ్వరరావు ను ఇంటి ఎదురుగా ఉండే చికెన్ సెంటర్ వ్యాపారి నరేష్ అతని స్నేహితుడు సాగర్ రాజు కలిసి ఇంట్లోంచి లాక్కొచ్చి కారణంగా కర్రలతో కొట్టి చంపాలని అతని కొడుకు సుబ్రహ్మణ్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా చంపేస్తానని బెదిరించారని అదే కోపంతో ఇంటిపై దాడి చేసి తమను కూడా కొట్టారని ఆయన పేర్కొన్నారు. రామగుండం సీఐ కృష్ణకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటేష్ గత 40 ఏళ్లుగా పాల వ్యాపారం చేస్తూ జీవిస్తున్నాడు. అతడి ఇంటి ముందు నివసించే నరేష్‌తో గతంలో గొడవలు జరిగాయి. ఈ కక్షను మనసులో పెట్టుకున్న నరేష్ మరో వ్యక్తితో కలిసి సోమవారం రాత్రి వెంకటేష్‌పై కర్రలతో దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన వెంకటేష్ అధిక రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పాత కక్షలే హత్యకు కారణమని ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కృష్ణకుమార్ వెల్లడించారు.



# దసరా పండుగ సందర్భంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**మన దునియా, అక్టోబర్ 13,మంచిర్యాల జిల్లా**

రాబోవు దసరా పండగ పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి- ఇందూ జ్ఞాన వేదిక లక్సెట్టిపేట్ కమిటీ , కోడిమ్యాల కమిటీ,హైదరాబాద్ కమిటీ భువనగిరి కమిటీ , మహబూబాబాద్ కమిటీ, కరీంనగర్ కమిటీ, హుజురాబాద్ కమిటీ ల సభ్యులఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగిశ్వరులు రచించినటువంటి త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ ఆధ్యాత్మిక గ్రంధాలను మంచిర్యాల జిల్లా, మందమర్రి మండలం లో మంగళవారం త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల పరిచయ, ప్రచార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినదని దశ అంటే పది అని , 'ర' అంటే నశింప జేయడం అని అర్థం ఐదు కర్మేంద్రియాలను, ఐదు జ్ఞానేంద్రియాలను యోగ మార్గంలో నశింప జేయడం అంటే మొత్తం పది ఇంద్రియాలను జయించడమే దశరా పండుగ అర్థం అని అందరూ తెలుసుకోవాలని గురువు గ్రంథాలలో వ్రాశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- లక్షెట్టిపేట్ కమిటీ, కొడిమ్యాల కమిటీ అధ్యక్షులు, సభ్యులు ఆర్.రాజు , రాకేష్ , హైదరాబాద్ కమిటీ భువనగిరి కమిటీ , మహబూబాబాద్ కమిటీ, కరీంనగర్ కమిటీ, హుజురాబాద్ కమిటీ, ఆరు కమిటీలు మందమర్రి పెద్ద ప్రచారంలో పాల్గొనడం జరిగినది ఒక 60 మంది సభ్యులతో ప్రచారం నిర్వహించడం జరుగుతుంది .. మొదటి రోజు... నాగిరెడ్డి, రవి, వేణు, రాజు, సత్యం, సందిప్, ప్రసాద్, సతీష్, నరెందర్, ఉమమ్మ, సునీత, నాగమణి, రవలి, రష్మిత, సాహిత్, అణు తేజ్, ఆదిత్య, రూపక్, శివాష్ణు, తదితరులు పాల్గొన్నారు.






# గ్రామీణ రోడ్ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత..

## హ్యామ్ రోడ్ల పనులను వేగవంతం చేయాలి - నాణ్యతలో రాజీ పడొద్దు

## పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క

**మన దునియా,హైదరాబాద్: అక్టోబర్ 13**

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, నిర్దేశించిన లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులకు స్పష్టం చేశారు. ఖైరతాబాద్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ తెలంగాణ స్టేట్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన ఇన్‌స్టిట్యూషనల్ స్ట్రెంగ్తెనింగ్ ప్రోగ్రామ్‌కు ఆమె హాజరయ్యారు. హామ్ రోడ్ల విధానంలో టెక్నికల్ షెడ్యూల్, పనుల పరిధి, సాంకేతిక బాధ్యతలు, ఇతర విధివిధానాలపై ఫీల్డ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణలో పాల్గొని రహదారుల అభివృద్ధి పనుల పురోగతి, లక్ష్యాలు, అమలు తీరుపై దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 7,448 కి.మీకు పైగా హామ్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని, ఈ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, ఆయన నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రోడ్ల నిర్మాణంలో ప్రతి రోజూ విలువైనదేనని, సమయం వృథా కాకుండా పనులను వేగవంతం చేయాలని సూచించారు.

**ప్రజల ప్రాణాలు కాపాడటంలో రోడ్ల పాత్ర కీలకం**

రహదారులు ప్రయాణ సౌకర్యాలు మాత్రమే కాదని, ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్నాయంటూ అత్యవసర సమయంలో అంబులెన్స్ హాస్పిటల్‌కి చేరాలన్నా, గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవలు అందాలన్నా రహదారులు ఎంతో అవసరమని మంత్రి సీతక్క వివరించారు. గ్రామాల్లో రోడ్ల సౌకర్యం సరిగా లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగులు అక్కడ పనిచేయడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. పరిశ్రమలు స్థాపించాలన్నా, పెట్టుబడులు రావాలన్నా రవాణా సౌకర్యాలు కీలకమని తెలిపారు. రహదారుల అనుసంధానమే ప్రాంతాల అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణంలో వేగంతోపాటు నాణ్యతకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. పనులు చేపట్టే ఏజెన్సీలతో అధికారులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ నాణ్యత లోపించకుండా చూడాలని ఆదేశించారు. అక్టోబర్ నుంచి జూన్ వరకు పనులు చేపట్టేందుకు అనువైన సమయమంటూ ఈ కాలాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని చెప్పారు. లక్ష్యాలను నిర్దేశించుని సమన్వయంతో పనిచేసి పనులు పూర్తి చేయాలన్నారు.

**గ్రామాల అభివృద్ధే లక్ష్యం**

ప్రజలు నివసించే ప్రాంతాల్లోనే మౌలిక సదుపాయాలు కల్పించాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో సమాన అభివృద్ధి జరగాలన్నారు. గ్రామాల్లోనే కుటుంబాలు గౌరవంగా, సౌకర్యవంతంగా జీవించే పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, భవనాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో ఇంజనీరింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని, తాము నిర్మించిన




రోడ్డు, కట్టించిన భవనం చూసినప్పుడు ప్రజలకు ఉపయోగపడే పనిచేశామనే సంతృప్తి ప్రతి ఉద్యోగికి కలగాలని సూచించారు. పంచాయతీ భవనాల నిర్మాణంతోపాటు ఇందిరా మహిళా శక్తి, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులను కూడా వేగవంతం చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ల విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, అవసరమైతే కాంట్రాక్టులను రద్దు చేసి ఇతర ఏజెన్సీలకు పనులు అప్పగించే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిశోర్, ఈఎన్‌సీ జగదీశ్వర్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో అసిఫ్ పాషా జన్మదిన వేడుకలు

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 13మన దునియా ప్రతినిధి:**

ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ అసిఫ్ పాషా జన్మదిన వేడుకలను మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అసిఫ్ పాషాను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గొన్నారు. మంత్రి, ఎమ్మెల్యేల సమక్షంలో తన జన్మదిన వేడుకలు జరగడం జీవితంలో ఎన్నటికీ మర్చిపోలేనని అసిఫ్ పాషా అన్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు.



# ప్రజల భద్రతే లక్ష్యం.. నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి.

## - జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్.







**మన దునియాభూపాలపల్లి:అక్టోబర్ 13**

భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ జిల్లాలో నేరాల పరిస్థితి, పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు పలు కీలక సూచనలు చేస్తూ, నేర నియంత్రణకు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, ప్రతి కేసును బాధ్యతగా తీసుకొని బాధితులకు సత్వర న్యాయం అందించేలా పనిచేయాలని స్పష్టం చేశారు. గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, నేరస్థులకు చట్టప్రకారం శిక్ష పడేలా పటిష్టమైన ఆధారాలతో దర్యాప్తు చేపట్టాలని సూచించారు. మిస్సింగ్ కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీ గుర్తించేందుకు సమన్వయంతో పనిచేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలను తీవ్రంగా పరిగణించాలని, పోక్సో కేసుల్లో దర్యాప్తు, ఆధారాల సేకరణ, కోర్టు విచారణకు సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని స్పష్టం చేశారు. జిల్లాలో దొంగతనాల నివారణకు రాత్రి గస్తీని ముమ్మరం చేయాలని, నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలపై నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో నమోదైన దొంగతనాల కేసులను సమీక్షిస్తూ నిందితులను గుర్తించడం, దొంగిలించబడిన సొత్తును రికవరీ చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలను సమర్థవంతంగా వినియోగించుకొని నేరాలను ఛేదించాలని, సి సి టి ఎం ఎస్ లో కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని, సైబర్ నేరాల నియంత్రణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపడుతూ, గ్రామస్థాయిలో పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని ఎస్పీ తెలిపారు. ప్రతి పోలీస్ అధికారి విధుల్లో జవాబుదారీతనంతో వ్యవహరిస్తూ, నేరాల నియంత్రణ, కేసుల పరిష్కారం, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ ఎ. సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# చెరువులకు వరద నీరు చేరేలా హైడ్రా చర్యలు

- ఇన్‌లెట్లు, ఔట్‌లెట్లలో పూడిక తొలగింపు - రంగంలోకి ఎంఆర్‌టీ, డీఆర్‌ఎఫ్ బృందాలు
- నగరవ్యాప్తంగా చెరువులు, నాలాల శుభ్రత
- కూకట్‌పల్లి నాలాలో మూడు కిలోమీటర్ల మేర పూడికతీత

**హైదరాబాద్, అక్టోబర్ 13మన దునియా ప్రతినిధి:**

నగరంలో వర్షాలు కురిసినప్పుడు వరద నీరు నేరుగా చెరువులకు చేరేలా హైదరాబాద్ విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ సంస్థ చర్యలు చేపట్టింది. చెరువులకు నీరు చేరే మార్గాల్లో అడ్డంకులను తొలగించడంతోపాటు ఇన్‌లెట్లు, ఔట్‌లెట్లను శుభ్రం చేసే పనులను ముమ్మరం చేసింది. ఇందుకోసం సంస్థకు చెందిన వర్షాకాల స్పందన బృందాలు, విపత్తు స్పందన బృందాలను పెద్ద సంఖ్యలో రంగంలోకి దించింది. కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, పూడికను తొలగిస్తూ నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. వర్షాలు తక్కువగా కురిసే సమయంలోనే చెరువుల పరిరక్షణ, పరిశుభ్రత పనులను పూర్తి చేయడం ద్వారా భారీ వర్షాలు వచ్చినప్పుడు వరద ముప్పును తగ్గించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న చెరువుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. చెరువుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడంతోపాటు నీటి ఉపరితలంపై విస్తరించే గుర్రపుడెక్కను తొలగిస్తున్నారు. చెరువుల చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు, ముళ్లపొదలను తొలగిస్తూ పరిసరాలను శుభ్రం చేస్తున్నారు. కుత్బుల్లాపూర్‌లోని లింగం చెరువు, దూలపల్లి చెరువు, లింగంపల్లిలోని గోపి చెరువు, మియాపూర్‌లోని గుర్నాథ చెరువు, పాలె చెరువు, మైసమ్మకుంట, హయత్‌నగర్‌లోని బతుకమ్మకుంట, మన్సూరాబాద్ చెరువు, సరూర్‌నగర్ చెరువు తదితర ప్రాంతాల్లో పనులు చేపడుతున్నారు. చెరువుల చుట్టూ పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడంతోపాటు జలవనరుల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. దసరా, బతుకమ్మ పండుగల సమయంలో ప్రజలు సందర్శించే చెరువుల వద్ద పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. బతుకమ్మ ఆడేందుకు అనువుగా ఉండే చెరువుల పరిసరాల్లో వ్యర్థాలను తొలగించడం, పిచ్చిమొక్కలను శుభ్రం చేయడం వంటి పనులను వేగవంతం చేశారు. ఎంఆర్‌టీ, డీఆర్‌ఎఫ్ బృందాలు వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో పనిచేస్తూ చెరువుల పరిసరాలను మెరుగుపరుస్తున్నాయి. నీటి వనరుల వద్ద అపరిశుభ్రత కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడటంతోపాటు చెరువుల చుట్టూ అందుబాటు మార్గాలను మెరుగుపరచడంపై దృష్టి సారించారు. పండుగల సందర్భంగా ప్రజలు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో పనులను ప్రాధాన్య క్రమంలో చేపడుతున్నారు. చెరువుల్లోకి వర్షపు నీరు సక్రమంగా చేరేందుకు ఇన్‌లెట్లు, నీరు బయటకు వెళ్లేందుకు ఔట్‌లెట్లు సరిగా పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. చెరువులకు అనుసంధానంగా ఉన్న కాలువల్లో చెత్త, పూడిక పేరుకుపోవడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉండటంతో వాటిని తొలగిస్తున్నారు.

# ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వజ్రేష్ యాదవ్.

మేడ్చల్.మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మంగళవారం ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ా×= అక్రమాలపై నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం రాష్ట్ర ముఖ్య నేతలతో భేటీ అయి, మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పెండింగ్ పనులపై చర్చించినట్లు సమాచారం.



# సింగరేణి కార్మికుల గొంతు నొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - కొప్పుల ఈశ్వర్, బాల్క సుమన్, కోరుకంటి చందర్ ధ్వజం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 13 మన దునియా ప్రతినిధి:**

: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను వినాశనం చేస్తూ కార్మికుల ప్రయోజనాలను గాలికి వదిలేసిందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రామగుండం సింగరేణి స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించనున్న సింగరేణి కార్మిక గర్జన సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, కోరుకంటి చందర్ మీడియాతో మాట్లాడారు.

**రూ.6,324 కోట్లు ఏమయ్యాయి?**

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ అభివృద్ధి కోసం పక్కన పెట్టినట్లు చెబుతున్న రూ.6,324 కోట్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. కార్మికుల జీతాలు, సంక్షేమం కోసం ప్రతి నెలా రూ.4,000 కోట్లు ఓడీ రూపంలో తెస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం, నిధులు ఉన్నప్పటికీ మళ్లీ ఓడీలు ఎందుకు తెస్తోందని నిలదీశారు. దీనిపై శ్వేతపత్రం విడుదల చేసి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు.

**అవినీతికి పాల్పడుతున్న కాంగ్రెస్ పెద్దలు**

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ సోలార్ ప్లాంట్లు, డీజిల్, పెట్రోలు కొనుగోళ్లు, ఓబీ వర్క్స్ టెండర్లు, పేలుడు పదార్థాల కొనుగోళ్లలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

**కార్మిక గర్జనను విజయవంతం చేయండి**

రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ బుధవారం సాయంత్రం 5 గంటలకు గోదావరిఖని సింగరేణి స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించే కార్మిక గర్జన సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలంలో కేసీఆర్ కార్మికులకు భరోసా ఇచ్చి, రాష్ట్ర ఏర్పాటు అనంతరం వారసత్వ ఉద్యోగాలు కల్పించారని గుర్తుచేశారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అక్రమాలను ఎండగట్టేందుకు నిర్వహిస్తున్న సభకు కార్మికులు, ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, కౌశ్య హరి మాజీ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ కోలేటి దామోదర్, విజయ రెడ్డి, మారుతి, మాసర్ల జోసెఫ్,






# ఓదెల బతుకమ్మ ఘాట్‌ను సందర్శించిన డీఎల్‌పీఓ దేవకీ దేవి

## పారిశుద్ధ్యం, ఏర్పాట్లపై పరిశీలన

**పెద్దపల్లి/ ఓదెల అక్టోబర్ 1మన దునియా ప్రతినిధి:**

ఓదెల గ్రామంలోని ఇటీవల నిర్మాణం చేసిన బతుకమ్మ ఘాట్‌ను డీఎల్‌పీఓ దేవకీ దేవి సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఘాట్ వద్ద చేపట్టిన సౌకర్యాలు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలను ఆమె పరిశీలించారు. బతుకమ్మ వేడుకలకు వచ్చే మహిళలు, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఘాట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పండుగ సందర్భంగా ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలంతా ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు కార్యక్రమంలో సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ ఎంపీడీవో అనిల్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి వెంకట లక్ష్మణ్ తోపాటు. తదితరులు పాల్గొన్నారు



మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం

బుధవారం
అక్టోబర్ 14, 2026

# అశ్వారావుపేట ఆతిథ్యానికి ఫిదా అయిన క్రీడాకారిణులు!

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో నల్గొండ జట్టుకు ప్రథమ స్థానం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తా.. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / అక్టోబర్ 12మన దునియా ప్రతినిధి:**

:అశ్వారావుపేటలో మూడు రోజుల పాటు ఉత్సాహభరితంగా సాగిన రాష్ట్రస్థాయి అండర్-20 బాలికల కబడ్డీ పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన స్థానిక ఇండోర్ మినీ స్టేడియంలో ఈ పోటీలను నిర్వహించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారిణులు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధురి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారిణులను అభినందించారు. రాష్ట్ర మాజీ ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ మువ్వ విజయబాబు కూడా పాల్గొన్నారు.

**నల్గొండ జట్టుకు ప్రథమ స్థానం**

మూడు రోజుల పాటు హోరాహోరీగా సాగిన పోటీల్లో నల్గొండ జిల్లా జట్టు ప్రథమ బహుమతి సాధించింది. రంగారెడ్డి జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలవగా, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ జిల్లా జట్లు సంయుక్తంగా తృతీయ బహుమతిని దక్కించుకున్నాయి. విజేత జట్లకు అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు.

**క్రీడాకారిణులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాం**

పోటీల నిర్వహణలో క్రీడాకారిణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచి వసతి, నాణ్యమైన భోజనం, అవసరమైన సౌకర్యాలు కల్పించామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. పోటీల విజయానికి సహకరించిన ప్రభుత్వ శాఖల అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, మున్సిపాలిటీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. నిర్వహణలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరి సేవలను గుర్తించి సన్మానించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల బాలికలకు రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశాలు కల్పించడం ఎంతో అవసరమని, అశ్వారావుపేటలో క్రీడల అభివృద్ధికి మరింత ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

**బాలికలు పట్టుదలతో లక్ష్యాలను చేరుకోవాలి: మాధురి రెడ్డి**

క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటములకు నిరాశ చెందకుండా పట్టుదలతో సాధన చేస్తూ ముందుకు సాగాలని మాధురి రెడ్డి క్రీడాకారిణులకు సూచించారు. క్రీడలు బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడాకారిణులకు మంచి వసతి, భోజనం, ఆత్మీయ వాతావరణం కల్పించి పోటీలను విజయవంతంగా నిర్వహించిన ఎమ్మెల్యే జారె





ఆదినారాయణను అభినందించారు.

**ఆతిథ్యంపై క్రీడాకారిణుల ప్రశంసలు**

వివిధ జిల్లాల జట్ల కెప్టెన్లతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేకంగా మాట్లాడి, పోటీల నిర్వహణపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అశ్వారావుపేటలో తమకు కల్పించిన సౌకర్యాలు, ఆతిథ్యంపై క్రీడాకారిణులు సంతృప్తి వ్యక్తం చేశారు. తమను సొంత బిడ్డల్లా చూసుకున్నారని, మంచి భోజనం, సౌకర్యవంతమైన వసతి కల్పించారని తెలిపారు. ఇంత ఆప్యాయంగా ఆదరించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, ఇక్కడ గడిపిన రోజులు మధురమైన అనుభూతిని ఇచ్చాయని పేర్కొన్నారు. మళ్లీ అశ్వారావుపేటకు వచ్చి ఆడాలని ఉందని, ఈ ప్రాంతాన్ని విడిచి వెళ్లాలంటే బాధగా ఉందని వారు చెప్పడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**పోటీల విజయానికి కృషి చేసిన వారికి సన్మానం**

పోటీల నిర్వహణలో కింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు సేవలందించిన వారిని నిర్వాహకులు గుర్తించి సన్మానించారు. ముఖ్యంగా మున్సిపాలిటీ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు, క్రీడా నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు జ్ఞాపికలు అందజేశారు. మూడు రోజుల పాటు క్రీడా పోటీలతో సందడిగా మారిన అశ్వారావుపేట ఇండోర్ మినీ స్టేడియం విజేతల సంబరాలు, క్రీడాకారిణుల ఆనందం, నిర్వాహకుల ఆత్మీయతతో పండుగ వాతావరణాన్ని తలపించింది. రాష్ట్రస్థాయి పోటీలను విజయవంతంగా నిర్వహించడం పట్ల క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం అశ్వారావుపేటలో క్రీడల అభివృద్ధికి, ముఖ్యంగా బాలికల క్రీడా ప్రతిభకు మరింత ప్రోత్సాహం అందించిందని అభిప్రాయపడ్డారు.

# ఓట్ చోర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

### సర్ ప్రక్రియ ను వెంటనే రద్దు చేసి, పాత విధానాన్నే పునరుద్ధరించాలి

### సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ అక్టోబర్ 13మన దునియా ప్రతినిధి:**

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని మాదారం లో సిఐటియు ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద దేశ ప్రజల ఓట్లు అక్రమంగా తొలగిస్తున్నారని, ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, బిజెపి ప్రభుత్వ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేస్తున్న నిరసన కారుల పై పారా మిలటరీ పోలీసు బలగాలతో క్రూర తత్వంగా దాడులు బిజెపి ప్రభుత్వం దాడులు చేయిస్తుందని అన్నారు. పోలీసుల ముసుగులో ఆర్ఎస్ఎస్, భజరంగ్ దల్ కార్యకర్తలతో నిరసన కారుల పై అన్యాయం గా దాడులకు పాల్పడుతున్నారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థను అణగదొక్కడంలో నరేంద్ర మోడీ, షా ప్రభుత్వం జ్ఞానేశ్ కుమార్ ను వాడుకుంటు ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. సుప్రీం కోర్టు ఆదేశాలను గౌరవించకుండా ప్రజల రాకపోకలపై ఆంక్షలు విధించి ప్రజా ఉద్యమాన్ని అణచివేసేందుకు కుట్ర పూరితంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. నిరసన లో కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ, మాణిక్ సర్కార్, మాజీ సిఎంలను ఎంపీ లను పోలీసుల కస్టడీలోకి తీసుకుని అరెస్టు చేసి జైల్లో పెట్టి అన్యాయం గా నిర్బంధించారన్నారు. దేశంలోని ఓటు తొలగించడం అంటే దేశ ప్రజల ప్రాణాలు కోల్పోయినట్లేనని అన్నారు. స్వాతంత్ర్య భారత దేశంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేసే కుట్రలు జరుగుతున్నాయని విటిని తిప్పికొట్టాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షణ కోసం బిజెపి ప్రభుత్వం పై కార్మిక వర్గం ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రాము, నరేష్, రంగమ్మ, గంగమ్మ, సీత, లక్ష్మీ, నారాయణ, చిన్న బాబు, తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ వాహనాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### - నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు :

### - పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 13మన దునియా ప్రతినిధి:**

పోలీస్ వాహనాల పనితీరు, నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని,ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు.మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీస్ వాహనాల పనితీరు, నిర్వహణను కమిషనర్ పరిశీలించారు. కమిషనరేట్ కార్యాలయంలో వాహనాలను స్వయంగా తనిఖీ చేసి,వాటి కండిషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీస్ వాహనాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా,అత్యవసర సమయాల్లో వెంటనే వినియోగించుకునే విధంగా సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వాహనాల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు అందించే పోలీస్ సేవలకు ఎలాంటి అంతరాయం కలగకూడదని స్పష్టం చేశారు. ప్రతి వాహనంపై డ్రైవర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి, వాహనాలను ఎల్లప్పుడూ మంచి కండిషన్‌లో ఉంచాలని సూచించారు. వాహనాల సర్వీసింగ్,టైర్లు, బ్రేకులు,లైట్లు, ఇంజిన్ తదితర ముఖ్యమైన అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. పోలీస్ వాహనాలను అన్ని విధాలుగా పూర్తి స్థాయిలో మంచి కండిషన్‌లో ఉంచిన డ్రైవర్లను గుర్తించి, వారికి రివార్డులు అందజేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంలో పోలీస్ వాహనాల నిర్వహణ కీలకమని, అధికారులు మరియు సిబ్బంది దీనిని బాధ్యతగా తీసుకుని విధులు నిర్వహించాలని సీపీ సూచించారు.



# బతుకమ్మ ఘాట్ సుందరీకరణ పనుల పర్యవేక్షణ

### - కమిషనర్ తో కలిసి పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మంచిర్యాల జిల్లా/ మందమర్రి, అక్టోబర్ 13మన దునియా ప్రతినిధి:**

మందమర్రి మున్సిపల్ పరిధిలోని సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మల నిమజ్జనం కోసం ఏర్పాటు చేస్తున్న బతుకమ్మ ఘాట్ ( మినీ ట్యాంక్ బండ్ ) సుందరీకరణ పనులను మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగుతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మంత్రి, ఎంపీ సహాకారంతో పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బతుకమ్మ ఘాట్ సుందరీకరణ పనులు చేపడుతున్నామని, పట్టణ ప్రజలంతా సుఖ సంతోషాలతో పండుగ వేడుకలు జరుపుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంద తిరుమలరెడ్డి, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్, మాజీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, గుడ్ల రమేష్, ఎస్.సి సెల్ జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్, యువజన నాయకులు అర్జున్ కుమార్, రాయబారాపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టిపిసి లో జరిగిన ఉమ్మడి జిల్లా క్రికెట్ పోటీల్లో కరీంనగర్ జట్టు విజయం

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 13మన దునియా ప్రతినిధి:**

ఉమ్మడి జిల్లా స్థాయి పాఠశాలల క్రికెట్ పోటీల్లో కరీంనగర్ జట్టు విజేతగా నిలిచింది. మంగళవారం ఎన్టీపీసీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల జట్లు పాల్గొని ప్రతిభను చాటాయి. ఆయా జట్ల మధ్య ఉత్సాహభరితంగా సాగిన పోటీల్లో కరీంనగర్ జట్టు విజయం సాధించింది. పెద్దపల్లి పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి కనుకుట్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోటీల నిర్వహణ జరిగింది. కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ విద్యా సంచాలకులు కొమురోజు శ్రీనివాస్, అంతడుపుల శ్రీనివాస్, భూమేష్‌తో పాటు పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక వైభవంగా శాంతి కల్యాణం

**సూర్యాపేట/నేరేడుచర్ల/ అక్టోబర్ 13:మన దునియా ప్రతినిధి:**

భక్తిభావం వెల్లివిరిసేలా.. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా శ్రీ నింబ మహాలక్ష్మి సమేత అశ్వత్థనారాయణ స్వామి వారి శాంతి కల్యాణ మహోత్సవాన్ని శ్రీ విజయ దుర్గాదేవి దేవస్థాన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం సంప్రదాయబద్ధంగా కల్యాణ మహోత్సవం జరిగింది.. హిందూ సంప్రదాయంలో పవిత్ర వృక్షాలకు విశేష ప్రాధాన్యం ఉంది. ఈ నేపథ్యంలో నిర్వహించే శాంతి కల్యాణ మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచనుంది.



ఈ పవిత్ర వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి, అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గుండా మల్లేష్ 6 వ వర్ధంతి

**మంచిర్యాల జిల్లా/మందమర్రి, అక్టోబర్ 13/ మన దునియా ప్రతినిధి:**

అమరజీవి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గుండా మల్లేష్ 6 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మందమర్రి పట్టణంలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి వనం సత్యనారాయణ సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్ లు మాట్లాడుతూ కామ్రేడ్ గుండా మల్లేష్ తన జీవితాన్ని పేదలు, కార్మికులు, కర్షకులు, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం అంకితం చేసిన గొప్ప



ప్రజా నాయకుడని కొనియాడారు. ఎర్రజెండా ఆశయాల కోసం, శ్రమజీవుల విముక్తి కోసం ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం, పేద ప్రజలకు న్యాయం జరిగే వరకు నిరంతరం పోరాడటమే కామ్రేడ్ గుండా మల్లేష్‌కు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. నేటి సమాజంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, కార్మికుల సమస్యలు, పేదల కష్టాలపై వామపక్ష శక్తులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఆర్ వెంకన్న ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంటోనీ దినేష్, ఎం.డి రసూల్, జక్కన బోయిన సమేందర్, హమాలి సంఘం నాయకులు డి. సంపత్, సాగే పోశం, పూరెల్ల శ్రీనివాస్, ఆవుల కుమార్, పూరెల్ల మహేష్, దామరకుంట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
బుధవారం
అక్టోబర్ 14, 2026

# నో' అంటే.. ఖాతాకు ముప్పు!

## - వాట్సాప్ సందేశాలతో సైబర్ మోసాలు..
## - అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ హెచ్చరిక..

**సూర్యాపేట, టౌన్ అక్టోబర్ 13మన దునియా ప్రతినిధి:**

గుర్తుతెలియని నంబర్ల నుంచి వాట్సాప్‌కు వచ్చే బ్యాంకు లావాదేవీల సందేశాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ సూచించారు. 'మీ ఖాతా నుంచి నగదు మినహాయించబడింది.. మీరు ఈ లావాదేవీ చేయకపోతే వెంటనే చీూ అని స్పందించండి' అంటూ వచ్చే అనుమానాస్పద సందేశాలకు బదులివ్వవద్దని హెచ్చరించారు.

**భయపెట్టి మోసాలకు యత్నం**

సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతా నుంచి నగదు పోయిందంటూ సందేశాలు పంపి ప్రజల్లో ఆందోళన కలిగించే ప్రయత్నం చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఇలాంటి సందేశాలకు స్పందించకుండా, అనుమానాస్పద లింకులను తెరవకుండా జాగ్రత్త పడాలని సూచించారు. తెలియని ఫైళ్లను దిగుమతి చేసుకోవడం, వాటిని ఏర్పాటు చేసుకోవడం వల్ల ఫోన్ భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు.

**ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే సందేశాలకు "జుూ', 'చీూ' అంటూ స్పందించవద్దని, అనుమానాస్పద లింకులపై నొక్కవద్దని ఎస్పీ సూచించారు. ఖాతా నుంచి నగదు మినహాయించబడినట్లు సందేశం వస్తే ఆందోళన చెందకుండా బ్యాంకు అధికారిక అనువర్తనం లేదా అంతర్జాల బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలను తనిఖీ చేసుకోవాలన్నారు. బ్యాంకు ఖాతా వివరాలు, రహస్య సంకేతాలు, వ్యక్తిగత గుర్తింపు సంఖ్యలు, ఒకసారి వినియోగించే సంకేత సంఖ్యలను ఎవరికీ వెల్లడించవద్దని తెలిపారు. బ్యాంకును సంప్రదించాల్సి వస్తే అధికారిక వెబ్‌సైట్, అనువర్తనం లేదా ధ్రువీకరించిన వినియోగదారుల సేవా నంబరును మాత్రమే ఉపయోగించాలని సూచించారు.

**మోసపోతే వెంటనే 1930కు ఫోన్ చేయాలి**

సైబర్ మోసానికి గురై నగదు కోల్పోతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ సహాయ నంబరు 1930కు ఫోన్ చేయాలని ఎస్పీ సూచించారు. అలాగే »»www.cyber-crime.gov.inµµ (https://www.cybercrime.gov.in) వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. సకాలంలో ఫిర్యాదు చేయడం వల్ల నగదు లావాదేవీలను నిలిపివేసేందుకు అవకాశం పెరుగుతుందని తెలిపారు. సైబర్ నేరగాళ్ల మాయమాటలకు మోసపోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని భద్రంగా ఉంచుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.




# సింగరేణి కార్మికులకు బోనస్ పెంచాలి

## కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులను మోసం చేసింది..
## ఐఎఫ్‌టీయూ జాతీయ నాయకుల విమర్శ

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 13 మన దునియా ప్రతినిధి:**




సింగరేణి కార్మికులకు గత ఏడాది ప్రకటించిన బోనస్‌నే కొనసాగిస్తూ, ఈ ఏడాది ఎలాంటి పెంపుదల లేకుండా ప్రకటించడం కార్మికులను మోసం చేయడమేనని ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్, జాతీయ ఉపాధ్యక్షుడు సాదినేని వెంకటేశ్వరరావు విమర్శించారు. కార్మికుల కష్టార్జితంతో సంస్థ లాభాల బాటలో పయనిస్తున్నప్పటికీ, వారి లాభాల వాటాను పెంచడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. బోనస్ ప్రకటనపై కోల్‌బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు, మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు ఐ. కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన టి. శ్రీనివాస్, సాదినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఒకప్పుడు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన సింగరేణిని కార్మికుల కష్టంతోనే లాభాల బాటలోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. గత ఏడాది శాశ్వత కార్మికులకు 34 శాతం లాభాల వాటా, కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 బోనస్ ఇచ్చారని తెలిపారు. ఈ ఏడాది శాశ్వత కార్మికులకు 40 శాతం, కాంట్రాక్టు కార్మికులకు 10 శాతం బోనస్ ఇవ్వాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గత ఏడాది మాదిరిగానే బోనస్ ప్రకటించడం కార్మికులను నిరాశకు గురిచేసిందన్నారు. ఈ విషయంలో సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులు కార్మికులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**ఓట్ల తొలగింపుపై ఆందోళన**

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) పేరుతో దేశవ్యాప్తంగా కోట్లాది ఓట్లు తొలగిస్తున్నారని, తెలంగాణలోనూ లక్షలాది మంది ఓటర్ల హక్కులకు భంగం కలుగుతోందని ఐఎఫ్‌టీయూ నాయకులు ఆరోపించారు. కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మరణించిన వారి ఓట్లను మినహాయించి, మిగిలిన తొలగింపులపై సమీక్ష జరిపి అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని కోరారు. ప్రజా ఉద్యమాలపై కేంద్ర ప్రభుత్వం నిర్బంధ చర్యలకు పాల్పడుతోందని విమర్శిస్తూ, ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న విద్యార్థి, యువజన, ప్రజా ఉద్యమాల్లో కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**కార్మిక సమస్యలపై ఉద్యమాలు**

ఆటో, మోటారు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతన సమస్యలను పరిష్కరించాలని సమావేశం తీర్మానించింది. షెడ్యూల్డ్ ఎంప్లాయ్‌మెంట్ కార్మికులకు నష్టం కలిగిస్తున్న జీవో నంబర్ 6ను ఉపసంహరించుకోవాలని, నెలకు కనీస వేతనం రూ.30 వేలు నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించింది. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జె. సీతారామయ్య, ఆర్. జనార్దన్, భూమయ్య, శివబాబు, సూర్య శివాజీ, రసూలుద్దీన్, సారంగపాణి, నాగయ్య, ఏ. వెంకన్న, ఈ. నరేష్, ఈదునూరి రామకృష్ణ, డి. బ్రహ్మానందం, చిలుక శంకర్, ఐ. రాజేశం, హెచ్. లింగయ్య, భూమేశ్వర్, రామన్న, డి. ప్రసాద్, శివకుమార్, మేకల రామన్న, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ నిమజ్జనానికి మెట్లు, విద్యుత్ దీపాలు ఎన్టిపిసి యాజమాన్యం ఏర్పాటు చేయాలి

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 13మన దునియా ప్రతినిధి:**

ఎన్టీపీసీ కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న కాలువలో ఈ నెల 18న నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ నిమజ్జనానికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని రామగుండం ఏరియా ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు ఎన్టీపీసీ యాజమాన్యాన్ని కోరారు.ప్రతి సంవత్సరం ఈ ప్రాంతంలో సద్దుల బతుకమ్మ నిమజ్జనం నిర్వహిస్తున్న నేపథ్యంలో అన్నపూర్ణ కాలనీ ప్రజలు, మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాలువలోకి దిగేందుకు వీలుగా మెట్లు నిర్మించడంతోపాటు నిమజ్జన ప్రాంతంలో తగినంత విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ మేరకు ఎన్టీపీసీ రామగుండం ఏజీఎం (హెచ్ఆర్--హెచ్ఓడీ), సీఎస్ఆర్--సీడీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు రెడపాక లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్, ఉపాధ్యక్షుడు టి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంలో దేవీ నవరాత్రులు.. నవదుర్గల తొమ్మిది రూపాలు..

## - శక్తి ఆరాధనతో సకల శుభాలు..
## - శరన్నవరాత్రుల విశిష్టతను చాటే ఆధ్యాత్మిక సంప్రదాయం

**సూర్యాపేట టౌన్ , అక్టోబర్ 13మన దునియా ప్రతినిధి:**



భారతీయ సంస్కృతీ సంప్రదాయాల్లో దేవీ నవరాత్రులకు విశిష్టమైన స్థానం ఉంది. ఆశ్వీయుజ మాసంలో నిర్వహించే శరన్నవరాత్రులు భక్తిశ్రద్ధలకు, ఆధ్యాత్మిక చింతనకు ప్రతీకగా నిలుస్తాయి. తొమ్మిది రోజులపాటు జగజ్జననిని తొమ్మిది రూపాల్లో అలంకరించి పూజించడం ఆనవాయితీగా వస్తోంది. పదో రోజున విజయదశమిని వైభవంగా జరుపుకుంటారు.దుర్గాదేవిని నవదుర్గల రూపాల్లో ఆరాధించడం ఈ ఉత్సవాల్లో ప్రధాన విశేషం. శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిధాత్రి రూపాల్లో అమ్మవారిని పూజిస్తారు. ప్రతి రూపం భక్తులకు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక సందేశాన్ని అందిస్తుంది.

**తొమ్మిది రూపాలు.. విశిష్ట ఆరాధనలు**

నవదుర్గల్లో మొదటి రూపమైన శైలపుత్రి పర్వతరాజు కుమార్తెగా ప్రసిద్ధి చెందింది. బ్రహ్మచారిణి తపస్సుకు ప్రతీకగా నిలుస్తుంది. చంద్రఘంట ధైర్యసాహసాలను, కూష్మాండ సృష్టిశక్తిని సూచిస్తాయి. స్కందమాత మాతృత్వానికి ప్రతిరూపం కాగా, కాత్యాయని శక్తి స్వరూపిణిగా కొలువుదీరుతుంది. కాళరాత్రి దుష్టశక్తుల వినాశనానికి, మహాగౌరి పవిత్రతకు, సిద్ధిధాత్రి సకల సిద్ధుల అనుగ్రహానికి ప్రతీకలుగా భక్తులు భావిస్తారు.

**సంప్రదాయాలకు ప్రతీకగా శరన్నవరాత్రులు**

శరన్నవరాత్రుల సందర్భంగా ఇళ్లను శుభ్రపరచి గడపలకు పసుపు, కుంకుమలు అలంకరించడం, మామిడి ఆకుల తోరణాలు కట్టడం, పూలతో అలంకరించడం వంటి సంప్రదాయాలు కనిపిస్తాయి. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహిస్తూ స్తోత్రాలు పారాయణం చేస్తారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు, సామూహిక ఆరాధనలు నిర్వహిస్తారు.సంప్రదాయ ఆచారాల ప్రకారం మొదటి మూడు రోజులు లక్ష్మీదేవిని, తరువాత మూడు రోజులు సరస్వతీదేవిని, చివరి మూడు రోజులు దుర్గాదేవిని ఆరాధిస్తారు. దుర్గాష్టమి, మహార్నవమి, విజయదశమి పర్వదినాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. దుర్గాష్టమి రోజున ఆయుధపూజ నిర్వహించడం, మహార్నవమి నాడు ప్రత్యేక పూజలు, హోమాలు చేయడం భక్తుల ఆచారాల్లో భాగంగా కొనసాగుతోంది.

# దుర్గాదేవి మండపంలో ఉచితంగా మొక్కలు పంపిణీ చేసిన మేయర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 13మన దునియా ప్రతినిధి:**

ప్రాణ వాయువైన ఆక్సిజన్ అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తున్న చెట్లను విరివిగా పెంచాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. మంగళ వారం 47 వ డివిజన్ కృష్ణాలయం వీధిలో ప్రతిష్టించిన దుర్గా దేవి మండపం వద్ద పూజలు చేసిన అనంతరం స్థానిక కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి ఆద్వర్యంలో చేపట్టిన ఉచిత మొక్కల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండంలో పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యం కారణంగా అనేక వ్యాధులు సంభవిస్తున్నందున వాటిని నివారించడానికి ప్రతి ఇంట్లో , వీధిలో మొక్కలు విరివిగా నాటవలసిన ఆవశ్యకత మరింత ఎక్కువగా ఉందని అన్నారు. వన మహోత్సవంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ఉచితంగా పండ్లు , పూల మొక్కలు పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. అన్ని డివిజన్ల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉచితంగా మొక్కలు తీసుకెళ్ళి వాటిని నాటి , పరిరక్షించి హరిత రామగుండం గా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వద్దూరి రవి , నగర పాలక సంస్థ ఎ ఇ తేజస్విని , టి పి ఓ నవీన్ , మెప్మా సి ఓ శ్వేత , నాయకులు కల్వల రంజిత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దుర్గా దేవి నవరాత్రుల్లో భాగంగా శివాజీ నగర్ పోచమ్మ గుడి నుండి ప్రదాన చౌరస్తా వరకు నిర్వహించిన ఊరేగింపులో దుర్గా మాత భవానీ లతో కలిసి కోలాటం ఆడుతూ నృత్యం చేశారు. అమ్మ వారికి మొక్కులు సమర్పించారు.

# భక్తితో 14 ఏళ్లుగా ఆధ్యాత్మిక వివేకానంద యూత్ సేవలు

## - పెద్దల జ్ఞాపకార్థం అన్నప్రసాద వితరణ..
## - గన్ను శీనివాస్-కృష్ణవేణి ఆదర్శంగా నిలిచిన కుటుంబం

**హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/అక్టోబర్ 1మన దునియా ప్రతినిధి:**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో మంగళవారం వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్న సందర్భంగా గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.గ్రామానికి చెందిన గన్ను వీరలక్ష్మి, వెంకటయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గన్ను కృష్ణవేణి-శ్రీనివాస్ అన్నప్రసాద వితరణకు సహకరించారు. తొలుత అమ్మవారి దీక్షలో ఉన్న భవానీలకు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ముల్కనూర్ గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 14 ఏళ్లుగా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు అన్నప్రసాద వితరణ వంటి సేవా కార్యక్రమాలను చేపడుతూ భక్తి సేవాభావాన్ని చాటుతున్నారు.అన్నప్రసాద వితరణకు సహకరించిన గన్ను శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATEHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST-506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATEHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST-506349. TELANGANA STATE, TITEL-code: RNI NUMBER; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com